ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 08.10.2025 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. మన దేశంలోనే అతి పెద్ద గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయమైన నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ప్రారంభిస్తారు.

2. యునైటెడ్ కింగ్ డమ్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ మన దేశంలోఈవాల్టీ నుంచి రెండు రోజుల పాటు పర్యటిస్తారు.

3. 2026 ఆర్థిక సంవత్సరానికి మన దేశంలో స్థూల జాతీయోత్పత్తి పెరుగుదల అంచనాలను ప్రపంచ బ్యాంక్ 6.3 శాతం నుంచి 6.5 శాతానికి పెంచింది.

4. ఐసిసి మహిళల ప్రపంచ కప్ క్రికెట్ టోర్నమెంట్ లో నిన్న ఇంగ్లండ్ , బంగ్లాదేశ్ ని ఓడించింది. ఈరోజు ఆస్ట్రేలియా, పాకిస్థాన్ తో తలపడుతుంది.

**PM- MUMBAI PROJECTS**:

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈరోజు ముంబైలో అనేక అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు చేస్తారు. భారత్లో అతి పెద్ద గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయమైనా నవి ముంబై అంతర్జాతీయ విమానాశ్రయంలో మొదటి దశను ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. 19,650 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించిన మొదటి దశ విమానాశ్రయం భారత్ ను భౌగోళిక విమానయాన కేంద్రంగా మార్చాలన్న ప్రధానమంత్రి దార్శనికతకు అనుగుణంగా రూపొందించారు. ప్రపంచంలోనే అత్యంత సమర్థవంతమైన విమానాశ్రయాల్లో ఒకటిగా తీర్చిదిద్దిన ఈ విమానాశ్రయంలో వార్షికంగా 9 కోట్ల మంది ప్రయాణికులు విమాన సేవలు వినియోగించుకుంటారు. 3.25

మిలియన్ మెట్రిక్ టన్నుల మేరకు సరుకు రవాణా జరుగుతుందని అంచనా వేస్తున్నారు. ముంబై మెట్రో లైన్ 3 ఫేజ్ టు ని కూడా ప్రధానమంత్రి ఈరోజు ప్రారంభిస్తారు. మెట్రో లైన్ త్రీని జాతికి ఆయన అంకితం చేస్తారు. ఈ మొత్తం రైలు మార్గం నిర్మాణానికి 37,270 కోట్ల రూపాయలు ఖర్చయింది. ముంబై వన్ మనదేశంలో తొలి సమీకృత ప్రజా రవాణా యాప్ను కూడా ప్రధానమంత్రి ఈ సందర్భంగా ప్రారంభిస్తారు. 11 రవాణా సంస్థలను ఏకీకృతం చేస్తూ డిజిటల్ టికెటింగ్ ప్రయాణానికి సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందుకునేందుకు ఈ యాప్ తోడ్పడుతుంది. నైపుణ్య ఉపాధి ఔత్సాహిక పారిశ్రామిక స్ఫూర్తి సృజనాత్మకత శాఖ మహారాష్ట్రలో ప్రారంభిస్తున్న స్వల్పకాలిక ఎంప్లాయబులిటీ ప్రోగ్రామ్ని కూడా ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. 400 ప్రభుత్వ ఐటిఐలు, 150 ప్రభుత్వ సాంకేతిక ఉన్నత పాఠశాలలలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. దేశ పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి జరిపేందుకు యువతకు ఉపాధి పొందే అవకాశాలను అర్హతను పెంచేందుకు ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ప్రధానమంత్రి రేపు యునైటెడ్ కింగ్డమ్ ప్రధానమంత్రి కేర్ స్టార్మర్ ముంబైలో కలుసుకుంటారు.

**NSD**

**UK-PM VISIT**:

యునైటెడ్ కింగ్డమ్ ప్రధానమంత్రి కేర్ స్టార్మర్ మన దేశంలో ఈవేళ రేపు రెండు రోజులు పాటు పర్యటిస్తారు. అధికారిక హోదాలో సందర్శించడం ఇదే మొదటిసారి. యూకే ప్రధానమంత్రి మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారత యునైటెడ్ కింగ్డమ్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంలో వివిధ రంగాల్లో సాధించిన ప్రగతిని సమీక్షిస్తారని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలియజేసింది. వాణిజ్యం, పెట్టుబడి, సాంకేతిక పరిజ్ఞానం, సృజనాత్మకత, రక్షణ, భద్రత, వాతావరణం, ఇంధనం, ఆరోగ్యం , విద్యా, ప్రజా సంబంధాల వంటి వివిధ రంగాల్లో 10 సంవత్సరాల పాటు అమలు చేసే ప్రణాళికను ఈ సమగ్ర భాగస్వామ్యంలో ప్రధానంగా చేర్చారు. ఇద్దరు నాయకులు దిగ్గజాలతో కూడా చర్చలు జరిపి భారత యునైటెడ్ కింగ్డమ్ సమగ్ర ఆర్థిక

వాణిజ్య ఒప్పందం కింద కొత్త అవకాశాలను అన్వేషించే మార్గాలను నిర్ధారిస్తారు. ముంబైలో గ్లోబల్ ఫిన్ టెక్ ఫెస్ట్ ఆరవ సంచికకు కూడా ఇద్దరూ ప్రధాన మంత్రులు హాజరై ముఖ్య ఉపన్యాసాలు చేస్తారు.

**NSD**

**REV. CABINET DECISIONS**:

ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ నాలుగు రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం తెలియజేసింది. వీటికి 24 వేల 634 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని రైల్వే, సమాచార, ప్రసార శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్ న్యూఢిల్లీలో క్యాబినెట్ సమావేశం అనంతరం విలేఖరులకు తెలియజేశారు. ఈ రైలు మార్గాలు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, చత్తీస్గఢ్ లో 18 జిల్లాల గుండా ప్రయాణిస్తాయని మంత్రి తెలియచేశారు. ఈ ప్రాజెక్టు వల్ల 363 గ్రామాలకు కనెక్టివిటీ పెరుగుతుందని, రెండు ఆకాంక్ష జిల్లాలతో పాటు 85 లక్షల మంది జనాభా దీని వల్ల ప్రయోజనం పొందుతారని అశ్విని వైష్ణవ్ అన్నారు.

**[S/B ASHWINI-RAILWAYS]**

**NSD**

**INDIA GDP- WORLD BANK**:

2026 ఆర్థిక సంవత్సరానికి స్థూల జాతీయోత్పత్తి పెరుగుదల అభివృద్ధి రేటు అంచనాలను ప్రపంచ బ్యాంక్ 6.3 శాతం నుంచి 6.5 శాతానికి పెంచింది డిమాండ్ పటిష్టంగా ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి వేగం పుంజుకుంటోందని, జిఎస్టి సంస్కరణల వల్ల సత్ఫలితాలు లభిస్తున్నాయని అంటూ జూన్లో అంచనా వేసిన 6.3% నుంచి ఈ రేటును ప్రపంచ బ్యాంకు పెంచింది దక్షిణాసియా అభివృద్ధి అప్ డేట్ లో ప్రపంచ బ్యాంక్ భారత్ ప్రపంచంలోనే అతి వేగంగా పెరుగుతున్న ఆర్థవ్యవస్థగా కొనసాగుతోందని వినియోగంలో గణనీయమైన పెరుగుదల ఉందని తెలియజేసింది.

**NSD**

**HP-ACCIDENT**:

హిమాచల్ ప్రదేశ్ లోని బిలాస్పూర్ జిల్లాలో బాలు ఘాట్ ప్రాంతంలో ఒక ప్రైవేటు బస్సు పై కొండ చరియలు విరిగిపడడంతో జరిగిన ప్రమాదంలో 15 మంది మరణించినట్లు తెలుస్తోంది. అనేకమంది గాయపడ్డారు. సహాయ రక్షణ చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదం జరిగిన సమయంలో 30 మంది బస్సులో ప్రయాణిస్తున్నట్లు తెలుస్తోంది. వారిలో ఇద్దరు బాలికలను సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. సాయంత్రం బాలుఘాట్ ప్రాంతంలో ఈ కొండ చరియలు విరిగి పడ్డాయని పాలన యంత్రాంగం తెలిపింది. హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుక్కు సంఘటన పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. షిమ్లా నుంచి సహాయ రక్షణ చర్యలను ఆయన పర్యవేక్షిస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా బిలాస్పూర్ ప్రమాదంలో ప్రాణ నష్టం పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి మృతుల కుటుంబాలకు రెండు లక్షల రూపాయలు, గాయపడ్డ వారికి 50 వేల రూపాయల పరిహారాన్ని ఆయన ప్రకటించారు.

**NSD**

**UGC NET REGISTRATION**:

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నేషనల్ ఎలిజిబులిటీ టెస్ట్ యూజీసీ నెట్ పరీక్షను ఈ ఎడాది డిసెంబర్లో నిర్వహించేందుకు నమోదు ప్రక్రియను జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ ప్రారంభించింది. అధికారిక వెబ్సైట్లో అందుబాటులో ఉన్న లింక్ ద్వారా ఆసక్తి గల అభ్యర్థులు నెట్ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చు. యూజీసీ ఈ మేరకు నోటిఫికేషన జారీ చేస్తూ నవంబర్ ఏడో తేదీ వరకు రిజిస్ట్రేషన్ అందుబాటులో ఉంటుందని తెలియజేసింది. నవంబర్ 10వ తేదీ వరకు అవసరమైతే దిద్దుబాట్లు చేసుకుని నవంబర్ 12వ తేదీ లోపుగా ఖరారు చేయాలని కూడా యూజీసీ తెలిపింది. అర్హులైన అభ్యర్థులకు జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ ఇచ్చేందుకు 85 సబ్జెక్టుల్లో పీహెచ్డీ లోకి ప్రవేశానికి, అసిస్టెంట్ ప్రొఫెసర్ పదవుల నియామకానికి ఈ నెట్ పరీక్ష నిర్వహిస్తారు.

**NSD**

**PIYUSH GOYAL OMAN**

ఒమాన్లో దుర్భరమైన పరిస్థితులలో ఉన్న భారతీయ కార్మికుల 36 మందిని కాపాడి స్వదేశానికి తీసుకువచ్చే విషయంలో కేంద్రమంత్రి పియుష్ గోయల్ జోక్యం చేసుకున్నారు. భారతీయ జనతా పార్టీ నాయకుడు గోవింద ప్రసాద్ ఉత్తర ముంబై నుంచి చేసిన ఫిర్యాదు మేరకు పీయూష్ కోయల్ ఈ అంశంలో జోక్యం చేసుకున్నారు. ఉపాధి కోసం ఒమన్ కి వెళ్ళిన ఈ కార్మికులకు వేతనాలు ఆలస్యంగా చెల్లించడం, వసతి సౌకర్యాలు లేకపోవడం, పాస్ పోర్ట్ జప్తు చేసుకోవడం, యజమాని బెదిరింపులు మొదలైన ఇబ్బందులు ఎదుర్కోగా ఒమాన్లో భారత రాయబార కార్యాలయం స్థానిక అధికారులతో కలిసి ఇబ్బందుల్లో ఉన్న కార్మికులను గుర్తించి వారిని స్వదేశానికి తిరిగి పంపింది.

**NSD**

**IMD**

అస్సాం, మేఘాలయ, మిజోరం, త్రిపుర, నాగాలాండ్, మణిపూర్, కోస్తా, కర్ణాటక, కేరళ, మహిలో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ సూచించింది. పుదుచ్చేరి, కారైకల్, గోవా, లక్షద్వీప్, మధ్య మహారాష్ట్ర, రాయలసీమ, దక్షిణ కర్ణాటకలో కూడా ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయి. ఒడిశా లోను, పశ్చిమ బెంగాల్లో, గంగా పరివాహక ప్రాంతాల్లోనూ అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని, ఢిల్లీలో మాత్రం వర్షపాతం రేపటి నుంచి తగ్గుముఖం పట్టవచ్చునని భారత వాతావరణ శాఖ సీనియర్ శాస్త్రవేత్త ఆర్కే జెనామని ఆకాశవాణికి తెలియజేశారు.

బైట్ … జెనామని

**NSD**

**WOMEN'S CRICKET WORLD CUP**:

ఐసీసీ మహిళల క్రికెట్ ప్రపంచ కప్ పోటీలో నిన్న రాత్రి గువాహతీ లో జరిగిన మ్యాచ్లో ఇంగ్లాండ్, బంగ్లాదేశ్ ను నాలుగు వికెట్ల తేడాతో ఓడించింది. ఈరోజు కొలంబోలోని ప్రేమ దాస స్టేడియంలో జరిగే మ్యాచ్లో ఆస్ట్రేలియా, పాకిస్తాన్ తో తలపడుతుంది. భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం మూడు గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది.

**NSD**

**PM- MUMBAI PROJECTS**:

Prime Minister Narendra Modi will inaugurate key development projects in the Mumbai today. In line with his vision of transforming India into a global aviation hub, the Prime Minister will inaugurate the Phase 1 of the new Navi Mumbai International Airport, India's largest Greenfield airport, built at a cost of 19,650 crore rupees. The airport, designed to be among the most efficient in the world, will handle 90 million passengers annually and 3.25 million metric tonnes of cargo. During the visit, the Prime Minister will also inaugurate Phase 2B of the Mumbai Metro Line-3, constructed at an estimated cost of around 12 thousand 200 crore rupees. In addition, he will dedicate the entire Mumbai Metro Line 3 to the nation with a total cost of over 37 thousand 270 crore rupees, marking a major milestone in the city's urban transport transformation. He will also launch 'Mumbai One,' India's first integrated public transport app connecting 11 transport operators, enabling digital ticketing and real-time journey updates. The Prime Minister will also inaugurate the Short-Term Employability Program, a pioneering initiative by the Department of Skill, Employment, Entrepreneurship, and Innovation in Maharashtra. The program will be rolled out across 400 Government ITIs and 150 Government Technical High Schools, marking a major step in aligning skill development with industry requirements to enhance employability. Tomorrow, Mr. Modi will host visiting UK Prime Minister Keir Starmer in Mumbai. Mr Modi and Mr Starmer will review the progress made across various areas of the India-UK Comprehensive Strategic Partnership in diverse aspects of the 'Vision 2035. Both leaders will review India-UK strategic partnership and address the Global Fintech Fest 2025 at Jio World Centre, focusing on AI, innovation, and inclusive finance.

**UK-PM VISIT**:

Prime Minister of the United Kingdom Keir Starmer will be on a two day visit to India from today. This will be Prime Minister Starmer's first official visit to India. The External Affairs Ministry said the visiting dignitary and Prime Minister Narendra Modi will review the progress made across various areas of the India-UK Comprehensive Strategic Partnership, in diverse aspects of the 'Vision 2035' tomorrow in Mumbai. This partnership outlines a focused and time-bound 10-year roadmap encompassing key pillars such as trade and investment, technology and innovation, defence and security, climate and energy, health, education, and people-to-people relations. Both leaders are expected to interact with business and industry representatives to explore opportunities under the India-UK Comprehensive Economic and Trade Agreement, which serves as a central pillar of the future India-UK economic partnership. They will also exchange views on issues of regional and global importance. Prime Minister Modi and Prime Minister Starmer will also attend the 6th edition of the Global Fintech Fest in Mumbai and deliver keynote addresses. The leaders will also engage with industry experts, policymakers and innovators. The visit will provide a valuable opportunity to reaffirm the shared vision of India and the United Kingdom to build a forward-looking partnership.

**HP-ACCIDENT**:

In Himachal Pradesh, a private bus was hit by a landslide, resulting in the deaths of 15 people so far, while several others have been reported injured in the Balughāt area of Jhanduta subdivision, Bilaspur district. The bus was traveling from Marotan in the Kothdhar area of the district to Ghumarwin. Rescue and relief operations are being carried out by the administration. There were about 30 passengers on board the bus, of whom two young girls have been rescued safely. According to the information received, the landslide occurred this evening in the Balughāt area of Jhanduta subdivision, claiming 15 lives and injuring several others. The administration is continuing its rescue operations to save the passengers trapped in the bus. Chief Minister Sukhvinder Singh Sukhu has expressed grief over the accident and directed the administration to expedite the relief and rescue efforts. The Chief Minister is monitoring the relief operations from Shimla. Meanwhile, Prime Minister Narendra Modi, in a

social media post, expressed deep sorrow over the loss of lives in the Bilaspur accident. He conveyed his condolences to the affected families and prayed for the speedy recovery of the injured. The Prime Minister also announced an ex-gratia of 2 lakh rupees from the Prime Minister's National Relief Fund (PMNRF) for the next of kin of each deceased and 50 thousands rupees for the injured.

**INDIA GDP- WORLD BANK**:

The World Bank has raised India's growth forecast to 6.5 per cent for financial year 2026 from its earlier projection of 6.3 per cent in June, citing resilient domestic demand, strong rural recovery and the positive impact of Goods and Services Tax (GST) reforms. In its latest South Asia Development Update, the World Bank said that India is expected to remain the world's fastest-growing major economy, underpinned by strong consumption growth. However it downgraded the country's growth forecast to 6.3 per cent for financial year 2027 on back of the 50 per cent tariff imposed by the US. The World Bank has forecast growth in South Asia to be robust at 6.6 per cent this year, however projected it to slow to 5.8 per cent in 2026, a downward revision of 0.6 percentage points from the April forecast. It added that region's prospects faced heightened downside risks from an uncertain global environment, socio-political unrest, and labour market disruptions posed by emerging technology such as artificial intelligence (AI).

**UGC NET REGISTRATION**:

The National Testing Agency (NTA) has begun the registration process for the University Grants Commission National Eligibility Test, UGC NET December 2025. Interested candidates can apply for the National Eligibility Test through the link available on the official website. As per UGC's notification, the registration process will remain open till the 7th of November. The correction window will open on the 10th of november and will close on the 12th of november. The examination will be conducted to award 'Junior Research Fellowship' to eligible candidates and for the appointment as 'Assistant Professor' and admission to PhD across 85 subjects.

The Cabinet Committee on Economic Affairs (CCEA) has approved four multi-tracking railway projects worth 24 thousand 634 crore rupees. Briefing media after the cabinet meeting in New Delhi yesterday, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said, the projects include the construction of third and fourth lines along Wardha-Bhusawal section and Vadodara-Ratlam corridor and fourth lines on Gondia-Dongargarh stretch and Itarsi-Bhopal-Bina section to enhance connectivity across the country.

**[S/B ASHWINI-RAILWAYS -S I -51 SECS ]**

<><><>

**PIYUSH GOYAL**

Union Minister Piyush Goyal intervened to rescue 36 Indian workers from distressing conditions in Oman, following a complaint brought to his notice by BJP leader Govind Prasad from North Mumbai. The workers, who had travelled to Oman seeking employment, faced delayed salaries, cramped accommodations, confiscated passports, and threats from their employer. The Indian Embassy in Oman, acting swiftly with local authorities, traced all affected workers and arranged temporary shelter at a Gurudwara before facilitating their repatriation. Minister Goyal directed his team to prioritize such cases, emphasizing the government's commitment to protecting Indian workers abroad.

<><><>

**IMD**

India Meteorological Department (IMD) has forecast heavy rainfall over Assam, Meghalaya, Mizoram, Tripura, Nagaland, Manipur, Coastal Karnataka, Kerala, Mahe, and Tamil Nadu today. The IMD also predicted heavy rainfall over Puducherry, Karaikal, Konkan, Goa, Lakshadweep, Madhya Maharashtra, Rayalaseema, and South Interior Karnataka today.

**WOMEN'S CRICKET WORLD CUP**:

In the ICC Women's Cricket World Cup, England defeated Bangladesh by 4 wickets at the Barsapara Cricket Stadium in Guwahati last night. England notch up their second win of the tournament while Bangladesh have been handed their first defeat of the World Cup. After being invited to bat first, Bangladesh were bowled out for just 178 runs, with only 2 balls remaining

in the stipulated 50 overs. Sobhana Mostary was the top scorer with 60 runs, while Rabeya Khan also remained unbeaten with 43 runs. For England, Sophie Ecclestone bagged highest 3 wickets. In response, England made it a hard-fought chase, but Heather Knight's match winning innings of 79 not out helped the side in securing victory. She also got the Player of the Match award for her unbeaten innings. In today's fixture, Australia will face Pakistan at the R. Premadasa Stadium in Colombo. The match will begin at 3 PM, Indian Time.